
# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

మంగళవారం | 10 సెప్టెంబర్ 2024 | పేజీలు 8

GOVERNMENT OF TELANGANA
(REVENUE DEPARTMENT)

Office of the Tahsil,
Gandimaisamma-Dundigal Mandal.

Dated:07.05.2024.

No.B/528/2024

NOTICE UNDER SECTION 7 OF
A.P. LAND ENCROACHMENT ACT III OF 1905

To
Kum. Gaddam Sahiti Reddy D/o. G.Surender Reddy

Whereas you are reported to be un-authorized occupation of the land specified in the scheduled below, which is the property of Government. You are hereby given notice that if you desire so you may, before 2 days show cause either in person or in writing before me/the Collector why you should not addition to the full assessment on the land under section (3) (1) of the Act to the rate prescribed by or under section 3 (ii) of the act to charged a penalty for such occupation under section 5 of Act III of 1905 or and be subjected to eviction from the land and things deposited there on under section 6 of the said Act.

| Name of Village | Sy. No. and Sub-Division | Description of land | Total extent Ac-gts., | Encroached extent Ac-gts., | Nature of Occupation |
|---|---|---|---|---|---|
| Bahadurpally | 227 | Poramboke | 353-35 | 400 sq. yds (approx) | (01) Shed |

In view of the above the Girdawar of this office are directed to service and to return the served copy.

Tahsildar,
Gandimaisamma-Dundigal Mandal.

9951944277

227లో అక్రమ షెడ్డుకు దుండిగల్ తహశీల్దార్ 4 నెలల క్రితం ఇచ్చిన నోటీసు..

- దుండిగల్ మండలంలో రూ.2 వేలకోట్లు విలువైన సర్కారు స్థలంపై రెవెన్యూ నిర్లక్ష్యం..
- ప్రభుత్వ భూమి అంటూనే.. రెవెన్యూ యంత్రాంగం ధరణి రిజిస్ట్రేషన్‌లు,పట్టా పాసు బుక్కులు..
- ఇంకోవైపు మేడ్చల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్‌లు..
- పంచాయతీరాజ్ నుండి 227 ప్రభుత్వ భూమిగా చూపించకుండానే సీసీరోడ్డు సాంక్షన్..
- ప్రభుత్వ భూముల పరిరక్షణ పేరుతో..? అధికారులే పరులకు పట్టం కడుతున్న వైనం..?
- ప్రభుత్వ భూములు కాపాడుతున్నారా..? భవిష్యత్తు కబ్జాలకు ఈ సీసీరోడ్డు వేసి సహకరిస్తున్నారా..?

# ప్రభుత్వ భూమిలో సీసీరోడ్డుకు...
# జిల్లా ఉన్నతాధికారుల ఆమోదం

## బహుదూర్‌పల్లి సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూమిలో సీసీరోడ్డు నిర్మాణం..

మాధవ్ పత్తి..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, సెప్టెంబర్ 9:**

ఓవైపు ప్రభుత్వ భూమి.. మరోవైపు గత ఇరవై ఏళ్ళుగా హైకోర్టు పరిధిలో ఉన్న బహుదూర్‌పల్లి సర్వే నెం.227 ప్రభుత్వ భూమి 353.35 ఎకరాలపై జిల్లా రెవెన్యూ యంత్రాంగం నిర్లక్ష్యం వహించడం బాధాకరం.. అందులోనూ స్వయంగా జిల్లా ఉన్నతాధికారి, ఈ తప్పుడు సీసీరోడ్డుకి ఆమోదం తెలిపడం మరీ బాధాకరం.. సదరు సర్కారు భూమిలో అక్రమ నిర్మాణాలపై, గత నాలుగేళ్ళుగా ఎప్పటికప్పుడు వార్తా కథనాలతో అధికారులు, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళిన వెంటనే కూల్చివేతలు చేపట్టిన అదే రెవెన్యూ యంత్రాంగం, ఇప్పుడు చిత్రవిచిత్ర రీతిలో వ్యవహరిస్తున్నారు.. రెవెన్యూ ఆధ్వర్యంలో ధరణీ రిజిస్ట్రేషన్‌లు..! మేడ్చల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్‌లు చేస్తున్నారు.. ఈ వ్యవహారంపై అనునిత్యం "పెన్ పవర్" దినపత్రికలో వరుస కథనాలు వచ్చినా పట్టించుకోలేదు.. రెండున్నర సంవత్సరాల అనంతరం మొక్కుబడిగా జిల్లా రిజిస్ట్రార్‌కి ఓ లేఖతో తహశీల్దార్ మమా అనిపించారు. ఇప్పుడు ఏకంగా కబ్జాదారులకు సహకారం అన్నట్టు వ్యవహరిస్తూ.? జిల్లా కలెక్టర్ సీసీరోడ్డుకు ఆమోదం తెలిపారని..! సదరు రోడ్డుపై చర్యల గూర్చి అడిగినందుకు, దుండిగల్ తహశీల్దార్ విలేఖరిపై తప్పుడు కేసు బనాయించడంపై..! 227 ప్రభుత్వ భూమి భవిష్యత్తు కబ్జాలకు భారీ కుట్రలో భాగమే ఈ సీసీరోడ్డు నిర్మాణం కీలకంగా మారనున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి..

-2లో

పెట్రోల్ బంకు ఎదురుగా 227 ప్రభుత్వ భూమిలో సోమవారం సీసీరోడ్డు వేస్తున్న వైనం..



- రూ.60 లక్షలు ప్రభుత్వ నిధులతో.. సర్కారు భూమికే శఠగోపం..!
- చర్యలు తీసుకోకపోగా.. నిజాలను నిర్భయంగా రాస్తున్న.. విలేఖరిపై తహశీల్దార్ కేసుపెట్టడం..
- తహశీల్దార్ నోటీసులు ఇచ్చిన అక్రమ షెడ్డు పక్కనే ఈ సీసీరోడ్డు నిర్మాణం..
- అధికారులు చేసే తప్పిదాలకు, ఆటంకం లేకుండా, ప్రశ్నించే విలేఖర్‌లపై కేసుపెట్టి బెదిరింపులా..?




ఎప్పటికప్పుడు ఓవైపు రోడ్డు రోలర్‌తో పనులు..



సర్వే నెం.227 ప్రభుత్వ భూమిలో సోమవారం సీసీరోడ్డు నిర్మాణ పనులు..

# బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం..
# మూడు రోజుల పాటు తెలంగాణలో భారీ వర్షాలు



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలో రాగల మూడు రోజులు ( సెప్టెంబర్ 10 నుంచి) భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది. వాయువ్య బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం కొనసాగుతుందని, ఒడిశా పూరీకి తూర్పు ఆగ్నేయ దిశలో 50 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైందని

-3 లో

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ప్రాధాన్యం ఇవ్వాలి

**హైదరాబాద్ పెన్ పవర్:**స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు సముచిత ప్రాధాన్యం కల్పించాలని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు సాధించుకునేందుకు సమిష్టిగా కృషి చేద్దామని రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు తీర్మానించారు. సోమాజీగూడ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ బీసీ జన సమితి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని జరిగింది. జన సమితి నాయకులు జస్వంత్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, రాజ్యసభ సభ్యులు ఆర్ కిష్టయ్య,

-3 లో



# ప్రభుత్వ భూమిలో సీసీరోడ్డుకు.. జిల్లా ఉన్నతాధికారుల ఆమోదం..



227లో దుండిగల్ తహాశీల్దార్ ఇచ్చిన నోటీసు ఈ అక్రమ షెడ్డుకే.. చర్యలు నిల్..



సర్వే నెం.120/24లో నిర్జన ప్రదేశంలో సీసీరోడ్డు పనులు 2021-22 జనవరి నాటి.. ఫైల్ ఫోటో..




## కేసులతో బెదిరిస్తే..! సర్కారు భూమి ప్రైవేటు అవుతుందా..?

దొమ్మరపోచంపల్లి సర్వే నెం.120 ప్రభుత్వ భూమిలో అప్పుడు రూ.10 లక్షల వ్యయంతో 2021లో అక్రమంగా సీసీరోడ్డుకి శ్రీకారం..! బహదూర్‌పల్లి సర్వే నెం.227 సర్కారు భూమిలో రూ.60లక్షల వ్యయంతో ఇప్పుడు సీసీరోడ్డు పనులు.! ప్రభుత్వ భూముల పరిరక్షణ అంటే ఇదేనా..? ఎవరిని నిందించాలి..? ఎవరిని ప్రశ్నించాలి..? పత్రికల్లో వార్తలు వచ్చినంత మాత్రాన చర్యలు తీసుకోవల్సిన అవసరం లేదు..! కానీ ప్రభుత్వ భూమి భవిష్యత్తు కబ్జాలకు దారులు వేస్తుంటే సహకరించడమే గాక..! వార్తలు రాస్తూ ప్రశ్నించే విలేఖరిపై తప్పుడు కేసులు బనాయిస్తే, 227 ప్రభుత్వ భూమి కాకుండా పోతుందా..? ఇప్పటికైనా బహదూర్‌పల్లి సర్వే నెం.227 ప్రభుత్వ భూమిలో సీసీరోడ్డు నిర్మాణంపై జిల్లా కలెక్టర్ విచారణ జరిపించి ప్రజల ఆస్తులను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు..



అధికారులు కందకం తవ్వినా.. యధేచ్చగా సీసీరోడ్డు..2021-22 జనవరి..

- మొదటి పేజి తరువాయి

మేడ్చల్ జిల్లా దుండిగల్ గండిమైసమ్మ మండలం బహుదూర్‌పల్లి 227 సర్వే నెంబర్‌లో మొత్తం 353.35 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందని రెవెన్యూ అధికారులు నిర్ధారించినదే..! సర్వే నెంబర్ 227లో ఓ వ్యక్తి 400 గజాల్లో నిర్మించిన అక్రమ షెడ్డుకు 2024 మే 7న పదిరోజుల వ్యవధితో షెడ్డు ఖాళీచేయాలని హెచ్చరికలతో దుండిగల్ గండిమైసమ్మ మండలం తహాశీల్దార్ నోటీసులు జారీచేసి 4 నెలలు గడిచినా నేటికీ చర్యలు తీసుకోకుండా కాలయాపన చేయడం పలు అనుమానాలకు తావిస్తోంది.. "పిల్లి కళ్ళు మూసుకుని పాలు త్రాగిన" చందంగా అధికారులు హాస్యాస్పదంగా వ్యవహరిస్తున్నారని స్పష్టమవుతుంది.. తహాశీల్దార్ నోటీసులు ఇచ్చిన అదే అక్రమ షెడ్డు పక్కనుండి వెళ్ళే 227 ప్రభుత్వ భూమిలో రోడ్డు నిర్మాణ పనులు సరైనదే అన్నట్టు తహాశీల్దార్ నుండి జిల్లా ఉన్నతాధికారుల వరకు, నిర్లక్ష్యం వహిస్తున్నారు..




పంచాయతీరాజ్ శాఖ అధికారులు, సర్వే నెం.227 ప్రభుత్వ భూమిని చూపించకుండానే, సర్కారు నిధులు రూ.60 వ్యయంతో సీసీరోడ్డు నిర్మించడానికి, జిల్లా ఉన్నతాధికారి అమోదం తెలిపారా.. తెలిసే సంతకం పెట్టారో జరుగుతున్న సీసీరోడ్డు నిర్మాణంతో తేటతెల్లం అవుతుంది.. ఓవైపు హైకోర్టు కేసులో ఉంది, మరోవైపు ప్రభుత్వ భూమిలో ఎలాంటి కబ్జా కార్యకలాపాలు తలపెట్టినా..! స్థానిక తహాశీల్దార్, అక్కడ పరిస్థితులను బట్టి అడ్డుకోవాలి.. లేదా ప్రాథమిక విచారణ చేపట్టి పై అధికారులకు నివేదిక పంపించాలి.. సీసీరోడ్డు నిర్మాణం సర్కారు భూమిలో ఉన్నట్టు స్థానిక తహాశీల్దార్ జిల్లా యంత్రాంగానికి నివేదించారా..? అంటే అధికూడా లేదని తెలుస్తోంది.. నోటీసులు ఇచ్చిన అక్రమ షెడ్డుపై నేటికీ చర్యలు తీసుకున్నారా..? అంటే అదీ లేదు..!

## ప్రభుత్వ స్థలంలో "సీసీరోడ్ల" నిర్మాణాలే.. కబ్జాకు స్కెచ్..?

కబ్జాలకు ఊతం.. రహదారుల నిర్మాణం.. అదేదో లక్షల మంది నడిచే హైవే కోసం అయితే, మరో దారి లేకపోతే ప్రభుత్వ స్థలమైనా పర్వాలేదు.. సర్వే నెం.227 ప్రభుత్వ భూమిలోని కమ్మ సంఘం భవన్ ఫంక్షన్ హాలుకు వెళ్ళేందుకు.. మద్యలో మూడు నాలుగు కుటుంబాలు ఉంటాయి కాబోలు..! అయినా ఇవన్నీ హైకోర్టు పరిధిలో ఉన్నప్పటికీ..! పంచాయతీరాజ్ శాఖ నుండి ప్రభుత్వ స్థలమని చూపించకుండా, జిల్లా ఉన్నతాధికారి అప్రువల్ తీసుకోవడం పంచాయతీ శాఖకు అలవాటు కాబోలు.. 2023 అక్టోబర్ 7న శిలాపలకంతో స్థానిక ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.. మరుసటి రోజు పెన్ పవర్ దినపత్రికలో వచ్చిన వార్తా కథనంతో అప్పటి మహిళా తహసీల్దారు పనులు చేయకుండా అడ్డుకున్నారు.. అందరూ అలా నిజాయితీగా ఉండరని..! 227 సర్కారు స్థలంలో ప్రస్తుతం జరుగుతున్న సీసీరోడ్డు నిర్మాణంతో తేటతెల్లం అయింది..

## తహాశీల్దార్ కార్యాలయం ఎదుటే..2021లో సీసీరోడ్డు ప్రభుత్వ స్థలమే..!

దుండిగల్ మండలంలో గవర్నమెంట్ భూములు కబ్జా చేయడానికి, పంచాయతీరాజ్ రోడ్లు వేయడం ఫ్యాషన్ అయిపోయింది.. 2021లో డి.పోచంపల్లి సర్వే నెం. 120/24లో నిర్జన ప్రదేశంలో రోడ్డు వేస్తుండగా "పెన్ పవర్" దినపత్రిక వార్తా కథనాలతో..! అప్పటి తహాశీల్దార్ భూపాల్ ఆదేశాలతో ఆర్ఐ పనులు నిలిపివేసి, కందకం తవ్వారు.. కబ్జాదారులు అందరూ సిఫార్సుల ప్రజాప్రతినిధిని కలిసి, ప్రభుత్వ భూమిలో 2021-22న నిర్జన ప్రదేశంలో "సిడిపి" నిధులతో, ఎక్కడో వేయాల్సిన, సీసీరోడ్డు నిర్మాణం, మరోచోట చేపట్టారు.. ప్రస్తుతం 2023-24 బహుదూర్‌పల్లి 227లోనూ పంచాయతీరాజ్ రోడ్డు వేయటం.. కబ్జాల కోసమే ఈ తతంగం అంటూ ఆరోపిస్తున్నారు..

# ముఖ్యమంత్రి వ్యాఖ్యలను ఖండించిన యూట్యూబ్ జర్నలిస్టులు..

## విధివిధానాలు రూపొందించండంటూ సూచన..

**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, సెప్టెంబర్ 9:** ఆ ట్యూబ్ ఈ ట్యూబ్ అంటూ యూట్యూబ్ జర్నలిస్టులను అవమాన పరుస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను యూట్యూబ్ జర్నలిస్టులు ఖండించారు. మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజక పరిధిలో సూరారంలో యూ ట్యూబ్ జర్నలిస్టులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం అన్ని శాటిలైట్ చానల్ లు సైతం సోషల్ మీడియా కేంద్రంగా పని చేస్తున్నాయని, ఇలాంటి తరుణంలో యూట్యూబ్ జర్నలిస్టులను అవమాన పరుస్తూ ముఖ్యమంత్రి వ్యాఖ్యానించడం బాధాకరమని అన్నారు. ప్రముఖ ఛానెల్స్‌లో పనిచేసిన జర్నలిస్టులే చాలా వరకు ఆయా యాజమాన్యాలతో ఇముడలేక స్వంతంగా యూట్యూబ్ ఛానెల్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు ప్రజలకు క్షణాల్లో సమాచారం అందించడంలో యూట్యూబ్ ఛానల్ లు ముందున్నాయని వారు ఈ సందర్భంగా గుర్తుచేశారు. యూ ట్యూబ్ చానెల్



నిర్వాహకులు, జర్నలిస్టులు ఇప్పటివరకు ప్రభుత్వం నుండి ఎలాంటి లాభాపేక్ష ఆశించకుండా పనిచేసుకుంటూ వెళ్తున్నారని, ఒకవేళ ముఖ్యమంత్రి విధివిధానాలు రూపొందిస్తే యూట్యూబ్ జర్నలిస్టులకు మరింత మేలు చేసిన వారెతారని వారు అన్నారు. గత ప్రభుత్వం కూలదానికి, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడటానికి సోషల్ మీడియా పాత్ర ఎంతటిలకమో ప్రతి ఒక్కరికి తెలుసని వారున్నారు. శాటిలైట్ ఛానల్స్ మించి యూట్యూబ్ ఛానల్ లు అత్యధిక ప్రేక్షకుల ఆదరణ పొందుతున్నాయని అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి వాస్తవాలు తెలుసుకుని ద యూ ట్యూబ్ జర్నలిస్టులకు సముచిత గౌరవం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూట్యూబ్ జర్నలిస్టులు గోగులపాటి కృష్ణమోహన్ (నా టీవి), దండుపాటి కోటేశ్వరరావు (ప్రజా గళం), పల్నాటి శివ (ఐవి34), శ్రీధర్ (న్యూస్ ఆన్ టీవి), విష్ణు చైతన్య (విసి మీడియా) తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్‌గా అరికెపూడి గాంధీ.. హరీశ్ రావు గరంగరం

హైదరాబాద్: శాసనసభ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (పీఏసీ) చైర్మన్‌గా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎస్టిమేట్స్ కమిటీకి చైర్మన్‌గా నల్లమడ ఉత్తమ్ పద్మావతి, ప్రజా పద్దుల సంఘం చైర్మన్‌గా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరయ్యను నియమిస్తూ లెజిస్లేచర్ సెక్రటరీ నరసింహచార్యులు బులిటెన్ విడుదల చేశారు. అయితే.. శాసనసభ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్‌గా అరికెపూడి గాంధీని నియమించడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఖూనీ చేస్తోందని, పీఏసీ చైర్మన్ పదవి ప్రధాన ప్రతిపక్షంకి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ కండువా కప్పుకున్న అరికెపూడి గాంధీకి ఎలా ఇస్తారని, లోక్ సభలో పీఏసీ చైర్మన్ కేసీ



వేణుగోపాల్‌కి ఇవ్వలేదా అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ భారత రాజ్యాంగాన్ని పట్టుకుని లోక్ సభలో మాట్లాడతారని, రాహుల్ గాంధీకి రాజ్యాంగం గురించి మాట్లాడే హక్కు లేదని హరీశ్ రావు విమర్శించారు. శాసనసభ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్‌గా బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఎంపికయ్యే అవకాశాలున్నాయని మీడియాలో వార్తలొచ్చాయి. ఆయనతో పాటు మరో ఇద్దరు ఎమ్మెల్యేలు కూడా సభ్యులుగా ఉండే అవకాశం ఉందని ప్రచారం జరిగింది. ఈ మేరకు కమిటీకి బీఆర్ఎస్ ముగ్గురు ఎమ్మెల్యేల పేర్లు కూడా ఇచ్చింది. హరీశ్ తో పాటు గంగుల కమలాకర్ పేరును, మరో ఎమ్మెల్యే పేరును బీఆర్ఎస్ ఇచ్చింది. కానీ.. ఇలా జరగకపోవడంతో బీఆర్ఎస్ గుర్రుగా ఉంది.

# కారు లో అక్రమంగా తరలిస్తున్న గంజాయి

**భద్రాద్రి కొత్తగూడెం, పెన్‌పవర్ సెప్టెంబర్ 9:** జూలూరుపాడు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో ఎస్సై రాణా ప్రతాప్, టాస్క్ ఫోర్స్ ఎస్ఐ ప్రవీణ్ తమ సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా కారులో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పట్టుకున్నారు. పట్టుబడిన కారు, ద్విచక్ర వాహనాన్ని స్టేషన్కు తరలించి పోలీసులు విచారించారు. కారులో 246 కేజీల గంజాయిని సీలేరు నుండి హైదరాబాద్ కు తరలిస్తున్నట్లు నిందితులు విచారణలో వెల్లడించినట్టు కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ తెలిపారు. పట్టుబడ్డ గంజాయి విలువ సుమారు 80 లక్షల ఉంటుందని డిఎస్పి తెలిపారు. పట్టుబడ్డ నిందితులు బూర్గంపాడు మండలం సారపాక కు చెందిన శివశంకర్ రెడ్డి, నాగేంద్రబాబుగా గుర్తించడం జరిగిందన్నారు. నిందితుల్లో ఒకరైన శివ శంకర్ రెడ్డి పై గతంలో పాల్వంచ టౌన్, భద్రాచలం పోలీస్ స్టేషన్, బూర్గంపాడు పోలీస్ స్టేషన్, మలక్పేట్ పోలీస్ స్టేషన్, మోతుగూడెం పోలీస్ స్టేషన్ లతోపాటు మహారాష్ట్రలోని లాతూర్ పోలీస్ స్టేషన్లో ఆరు గంజాయి కేసుల్లో నిందితుడిగా ఉన్నట్టు డిఎస్పి వెల్లడించారు. ఇతను గంజాయి పై అక్రమంగా కూడగట్టిన ఆస్తులను సైతం స్వాధీనం చేసుకోనున్నట్లు డిఎస్పీ తెలిపారు. గంజాయి అమ్మిన సేవించిన చట్టరీత్యా నేరమని అలా ఎవరైనా గంజాయి విక్రయానికి పాల్పడితే తమ దృష్టికి తీసుకురావాలని డి.ఎస్.పి సూచించారు. ఈ కేసులో ఎంతో చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకున్న జూలూరుపాడు ఎస్సై టాస్క్‌ఫోర్స్ సిఐ మరియు ఎస్ఐలకు రివార్డు అందిస్తున్నట్లు డిఎస్పి వెల్లడించారు..

# బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం.. మూడు రోజుల పాటు తెలంగాణలో భారీ వర్షాలు

- మొదటి పేజీ తరువాయి

వాతావరణ కేంద్రం పేర్కొంది. వాయువ్య దిశగా పయనించి.. రాబోయే మూడుగంటల్లో ఒడిశా తీరం దాటే అవకాశం ఉందని తెలిపింది. ఒడిశా మీదుగా వెళ్తూ అదే తీవ్రతను కొనసాగిస్తూ సోమవారం అర్ధరాత్రి వరకు వాయుగుండంగా బలహీనపడే అవకాశం ఉందని చెప్పింది. రాబోయే 24 గంటల్లో ఛత్తీస్‌గఢ్ మీదుగా పశ్చిమ వాయువ్య దిశగా పయనించే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈ క్రమంలో మరో మూడు రోజుల పాటు ( సెప్టెంబర్ 10 నుంచి) కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో అక్కడక్కడ అతిభారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని తెలిపింది. ఇక ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, ములుగు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని పేర్కొంది. రాజన్న సిరిసిల్ల, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షం కురిసేందుకు అవకాశం ఉందని పేర్కొంది. మంగళవారం ( సెప్టెంబర్ 10 )ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జయశంకర్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో వానలు పడుతాయని చెప్పింది. బుధవారం( సెప్టెంబర్ 11 ) ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని వివరించింది.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ప్రాధాన్యం ఇవ్వాలి

- మొదటి పేజీ తరువాయి

బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ గౌడ్, టీజేఎస్ ఉపాధ్యక్షులు పియల్ విశ్వేశ్వరరావు, బీసీ నాయకులు నరేందర్ గౌడ్ లు హాజరై ప్రసంగించారు. బీసీ రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నామని కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం హామీ ఇవ్వడంతోనే బీసీలంతా కాంగ్రెస్ వెంట నడిచారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం వెనుక బీసీల కృషి ఎంతగానో ఉందని అన్నారు. జాతీయస్థాయిలో ఒక విధానాన్ని కొనసాగిస్తున్న పార్టీ రాష్ట్ర స్థాయిలో అదే విధానాన్ని కొనసాగించాలని కోరుతున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల జరగబోతున్న తరుణంలో రిజర్వేషన్ల అంశంపై తీవ్రస్థాయిలో చర్చ జరుగుతున్నది అన్నారు. బీసీల నమ్మకాన్ని చూరగొనాలంటే జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ప్రజాస్వామిక విలువలను అమలు చేస్తున్న నమ్మకం తమకు ఉందని ప్రొఫెసర్ కోదండరామన్నారు.

# శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నదిలో గల్లంతు

**నిజామాబాద్, పెన్‌పవర్ సెప్టెంబర్ 9:** నిజామాబాద్ జిల్లా మెండోర మండలం శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గోదావరి నదిలో ఫెరోజ్ అనే వ్యక్తి గల్లంతయ్యాడు. స్నేహితుల కథనం ప్రకారం మహారాష్ట్ర ముంబై కి చెందిన ఫెరోజ్ జగిత్యాల జిల్లా కోరుట్ల కు ఆగస్టు 28 న బంధువుల ఇంటికి రావడం జరిగింది. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు గేట్లను వదిలిన విషయం తెలుసుకొని ప్రాజెక్టు సందర్శనార్థం మిత్రులతో కలిసి శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు రావడం జరిగింది. గేట్లు వదిలిన దృశ్యాలను చూస్తూ పొరపాటున కాలుజారి గోదావరి నదిలో పడి గల్లంతయ్యాడు. స్థానికుల సమాచారం ప్రకారం సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టి ఫెరోజ్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు

## వికారాబాద్ లో కుక్కల బెడద

**వికారాబాద్, పెన్ పవర్ సెప్టెంబర్ 9:**వికారాబాద్ పట్టన కేంద్రంలో వీధి కుక్కల నివారన వెంటనే చేపట్టాలని నిర్వహించిన బీఆర్ఎస్వీ యువ నాయకులు రాజేందర్ గౌడ్ ఆలంపల్లినుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు.
వికారాబాద్ పట్టన కేంద్రంలో వీది కుక్కల బెడద చాలా బాధాకరంగా ఉందంటూ వీటిపై సంబందిత అదికారులు వంటనే చర్యలు తీసుకోవలని అన్నారు. కుక్కల నివారనను నియంత్రించాలని గత రెండు సంవత్సరాల నుండి తాను సంబంధిత అదికారులకు ఎన్నో సార్లు రిప్రేజెంటేషన్ ఇచ్చిన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదంటు చిన్న పిల్లలు మరియు మహిళలు వీధులలో రాత్రివేళ తిరగాలంటే కుక్కల భయం అంటున్నారు. ఇలా ఎన్నో సార్లు పిల్లలను కరిచిన సందర్భాలన్న సంబందిత అదికారులు మాత్రం గాడ నిద్రలో వున్నారని హెద్దేవచేశారు. ఇకనుంచైన కుక్కల బారినుండి ప్రజలను కాపాడాలని లేదంటే సంబంధిత అదికారుల కార్రయలయాలముందు పెద్ద ఎత్తున ధర్నాలు చేపడతామని అన్నారు.

## గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన రాచకొండ సిపి సుధీర్ బాబు

**ఘట్కేసర్ , పెన్ పవర్ సెప్టెంబర్ 9:** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండలం ఎదులాబాదు గ్రామంలోని లక్ష్మి నారాయణ చెరువు వద్ద ఏర్పాటు చేసిన గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను, పరిశీలించిన రాచకొండ సీపీ సుధీర్ బాబు, ఎదులాబాద్ లక్ష్మి నారాయణ చెరువును సందర్శించారు. కమిషనర్ సుదీర్ బాబు వెంట డిసిపి పద్మజ, , ఏసిపి చక్రపాణి, సీఐ సైదులు, పోలీస్ సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు....

## ఫొటో గ్రాఫర్ వినాయకుడు...

**జగిత్యాల, పెన్ పవర్ సెప్టెంబర్ 9:**ఫోటో గ్రాఫర్ రూపంలో వినాయకుడు విగ్రహాన్ని మట్టితో తయారు చేసి పూజించిన తీరు ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన సంఘటన జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో చోటుచేసుకుంది. ధర్మపురి పట్టణానికి చెందిన ఫోటోగ్రాఫర్ వడ్లూరి రవీందర్ తనవృత్తి యైన ఫోటోగ్రఫీ కి చెందిన కెమెరా,లెన్స్ లు కల్గి ఉండి ఫోటో తీసుకున్నట్లుగా గణేష్ విగ్రహాన్ని ప్రతిష్ఠించి ఫోటోగ్రాఫర్ గణేష్ విగ్రహానికి వినాయక చతుర్థి ప్రత్యేక పూజలునిర్వహించారు.పర్యావరణ పరిరక్షణ తో పాటు తన వృత్తిని దైవంగా భావించి కెమెరా గణేష్ తో పాటు కెమెరాలకు పూజలు నిర్వహించినట్లు రవీందర్ తెలిపారు.

## నిజాం సాగర్ కు వరద పోటు

**నిజామాబాద్, పెన్ పవర్ సెప్టెంబర్ 9:** ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల వర ప్రదాయిని నిజాంసాగర్ ప్రాజెక్టుకు వరద పోటెత్తుతుంది. ఎగువ ప్రాంతాల నుండి ప్రాజెక్ట్ లోకి 30 వేల క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తోంది. అంతే మొత్తంలో ప్రాజెక్ట్ 5 గేట్లను ఎత్తి మంజీర నదిలోకి నీటి పారుదల శాఖ అధికారులు నీటిని విడుదల చేశారు. ఎగువన కర్ణాటకతో పాటు హల్ది వాగు, సింగూర్ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటి వల్ల నిజాం సాగర్ ప్రాజెక్టు కు వరద కొనసాగుతుంది. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి మట్టం 1405 అడుగులు. ప్రస్తుతం 1404.50 అడుగులకు చేరుకుంది. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి సామర్థ్యం 17.802 టీఎంసీలు కాగా ప్రస్తుతం 17.079 టీఎంసీలకు చేరుకుంది. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి మట్టానికి చేరుకోవడంతో అధికారులు అప్రమత్తంగా ఉంటూ..వరద ప్రవాహానికి తగ్గట్టుగా నీటిని మంజీరా నదిలోకి దిగువకు వదులుతున్నారు.

# అందరిని కాదని మహేష్ గౌడే ఎందుకు...

హైదరాబాద్, పెన్ పవర్ సెప్టెంబర్ 9: ఎట్టకేలకు తెలంగాణ కాంగ్రెస్‌కు కొత్త అధ్యక్షుడు నియమితులయ్యారు. పార్టీలో పలువురు సీనియర్లు పీసీసీ చీఫ్ పదవికి పోటీపడినా చివరికి మహేశ్‌కుమార్‌గౌడ్ వైపే కాంగ్రెస్ హైకమాండ్ మొగ్గు చూపింది. బలమైన బీసీ సామాజికవర్గానికి చెందిన నాయకుడికి పార్టీ బాధ్యతలు అప్పగించడంతో కొన్నిరోజులుగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. కీలకమైన పీసీసీ అధ్యక్ష పదవీ బాధ్యతలు దక్కించుకోవడంలో మహేష్‌కు కలిసి వచ్చిన అంశాలేంటి?తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్ నియమితులయ్యారు. ప్రస్తుతం రాష్ట్ర కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఉన్న ఆయనకు కాంగ్రెస్ హైకమాండ్ ప్రమోషన్ ఇచ్చింది. పీసీసీ అధ్యక్షుడి ఎంపికలో విధేయతకే పార్టీ అధిష్ఠానం ప్రాధాన్యమిచ్చి ఆయనను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. 2021 జులై నుంచి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి బాధ్యతలు కూడా నిర్వర్తిస్తున్నారు. ఆయన విజ్ఞప్తి మేరకు కాంగ్రెస్ అధిష్ఠానం పీసీసీ బాధ్యతల నుంచి తప్పించింది.బలమైన బీసీ సామాజికవర్గానికి చెందిన మహేష్‌కుమార్‌గౌడ్‌కి పీసీసీ బాధ్యతలు అప్పగించడంతో కొన్నిరోజులుగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. తెలంగాణ ఏర్పడిన తర్వాత పొన్నాల లక్ష్మయ్య, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రేవంత్‌రెడ్డిల అనంతరం 4వ పీసీసీ అధ్యక్షుడిగా మహేశ్‌కుమార్ గౌడ్ బాధ్యతలు చేపట్టనున్నారు. గతంలో 2004 నుంచి 2014 మధ్యకాలంలో రెండు సార్లు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన సమయంలో నిజామాబాద్ జిల్లాకు చెందిన డి.శ్రీనివాస్ ఉమ్మడి ఏపీ పీసీసీ అధ్యక్షుడిగా పనిచేశారు. ఇప్పుడు కూడా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరవాత అదే నిజామాబాద్ జిల్లాకు చెందిన మహేశ్‌కుమార్ గౌడ్‌కు పార్టీపగ్గాలు అప్పగించడం విశేషం.గత నవంబరులో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నిజామాబాద్ అర్బన్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీచేయడానికి మహేశ్‌కుమార్‌గౌడ్ టికెట్ ఆశించారు. అయితే కొన్ని సమీకరణాల వల్ల దక్కలేదు. కేసీఆర్ పోటీలో ఉండటంతో రేవంత్‌రెడ్డి కామారెడ్డి నుంచి కూడా పోటీ చేయడంతో.. మాజీ మంత్రి షబ్బీర్ అలీ ఆ స్థానం నుంచి తప్పుకొని నిజామాబాద్‌కు మారాల్సి వచ్చింది. దీంతో మహేశ్‌కుమార్ గౌడ్ అసెంబ్లీకి పోటీచేసే అవకాశం కోల్పోయారు. ఈ కారణంగానే కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 2024 జనవరిలో ఆయనను ఎమ్మెల్సీగా పార్టీ ఎంపిక చేసింది.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఉన్న మహేష్‌కు ఉన్న సాన్నిహిత్యం ఇప్పుడు ఆయనను పీసీసీ అధ్యక్షపీఠంపై కూర్చోబెట్టిందంటున్నారు. ఈ పదవి కోసం మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, ఎంపీ బలరాంనాయక్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో పాటు పలువురు పోటీపడ్డారు. కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండటంతో.. పార్టీ- ప్రభుత్వం మధ్య సమన్వయం అవసరం. అందుకే రేవంత్‌రెడ్డి ఏరికోరి ఆయనకు పదవి ఇప్పించుకున్నట్లు చెప్తున్నారు.విద్యార్థి రాజకీయాల నుంచి వచ్చి పార్టీనే అంటిపెట్టుకొని ఉండటం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సమన్వయంతో పనిచేసుకుంటూ విధేయుడిగా ఉంటారనే పేరు పొందడం మహేష్‌కు కలసి వచ్చింది ? ప్రస్తుత మంత్రివర్గంలో బీసీలకు కేవలం 2 మంత్రి పదవులు మాత్రమే ఇచ్చిన నేపథ్యంలో తెలంగాణలో బలమైన వర్గంగా గుర్తింపు పొందిన గౌడ్ వర్గానికి పెద్దపీట వేయాలన్న ఉద్దేశంతో అధిష్ఠానం మహేశ్‌కుమార్ గౌడ్ వైపు మొగ్గు చూపినట్లు రాజకీయవర్గాలు విశ్లేషిస్తున్నాయి.పీసీసీ చీఫ్ ఎంపిక అంకం ముగిసినందున.. రాష్ట్రంలో వరద పరిస్థితులు సద్దుమణిగి సాధారణ పరిస్థితులు నెలకొన్న అనంతరం మంత్రివర్గ విస్తరణ ఉండవచ్చని కాంగ్రెస్ నాయకులు అంచనా వేస్తున్నారు. రేవంత్‌రెడ్డి, మహేశ్‌కుమార్‌గౌడ్ కాంబినేషన్లో తెలంగాణలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని కాంగ్రెస్ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.

**లోకల్ బాడీ సవాల్**

స్థానిక సంస్థల ఎన్నికలే తన ముందున్న అతిపెద్ద సవాల్ అంటూ కుండబద్దలు కొట్టేశారు మహేష్ కుమార్ గౌడ్. సూటిగా సుత్తి లేకుండా తన టార్గెట్ ఏంటో ఫిక్స్ అయ్యారు. సీఎం రేవంత్ రెడ్డితో భేటీ తర్వాత మీడియాతో మాట్లాడుతూ, అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు. రాబోయే లోకల్ బాడీ ఎన్నికలే తన ముందున్న సవాల్ అని అన్నారు.
తన పదవి కోసం పోటీ చేసిన వారితోనూ కలిసి ముందుకెళ్తానని, అందర్నీ సమన్వయం చేసుకుంటూ స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతామని ధీమా వ్యక్తం చేశారు. రెండు మూడు రోజుల్లోనే టీపీసీసీ చీఫ్‌గా బాధ్యతలు తీసుకుంటానని, ప్రభుత్వానికి, పార్టీకి వారధిగా ఉంటానని స్పష్టం చేశారు. త్వరలోనే కమిటీలను నియమిస్తామని, ఖాళీగా ఉన్న పార్టీ పదవులను భర్తీ చేస్తామని చెప్పారు. గత పేదళ్లుగా పార్టీనే నమ్ముకున్న వారికి తగిన ప్రాధాన్యత ఉంటుందన్నారు మహేష్ కుమార్ గౌడ్.

# చంద్రబాబు ఇల్లు మునిగింది.. అందుకే కలెక్టరేట్ లో ఉంటున్నారు

**నీటిని విడుదల చేయాలని అధికారులు చెపుతున్నా ప్రభుత్వం పట్టించుకోలేదన్న కాకాణి**

**జగన్ నీళ్లలోకి దిగిన తర్వాతే చంద్రబాబు నీళ్లలోకి దిగారని ఎద్దేవా**

**వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శ**



**హైదరాబాద్ పెన్ పవర్:**వరద నివారణ చర్యలు తీసుకోవడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని వైసీపీ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. ఎప్పుడూ రియల్ టైమ్ గవర్నెన్స్ గురించి మాట్లాడే చంద్రబాబు వరద తీవ్రతను ఎందుకు అంచనా వేయలేకపోయారని ప్రశ్నించారు. బుడమేరుకు 1964లోనే వరద వచ్చిందని... అప్పుడు 10 మంది మృతి చెందారని తెలిపారు. భారీ వరద వచ్చే అవకాశం ఉందని, నీటిని విడుదల చేయాలని అధికారులు చెపుతున్నా ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. ముంపు ప్రాంతాల్లో ఉండే వారిని పునరావాస కేంద్రాలకు ఎందుకు తరలించలేదని కాకాణి ప్రశ్నించారు. చంద్రబాబు తన ఇంటి నుంచి పునరావాస కేంద్రమైన కలెక్టరేట్ కి వెళ్లారని చెప్పారు. చంద్రబాబు ఇల్లు నీటిలో మునిగిందని... అందుకే ఆయన తన ఇంటికి పోవడం లేదని... వరదలు తగ్గిన తర్వాతే ఇంటికి వెళ్తానని చెపుతున్నారని ఎద్దేవా చేశారు. జగన్ మోకాలు లోతు నీళ్లలోకి దిగిన తర్వాతే చంద్రబాబు నీళ్లలోకి దిగారని చెప్పారు.
వైసీపీ హయాంలో తీసుకొచ్చిన రేషన్ వాహనాలనే ఇప్పుడు ప్రభుత్వం వాడుతోందని కాకాణి అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు. ఇందులో భాగంగానే ప్రకాశం బ్యారేజీని వైసీపీ నేతలకు చెందిన బోట్లు ఢీకొన్నాయని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రైల్వే ట్రాక్ పక్కన చంద్రబాబు నిలబడితే... చంద్రబాబుకు తప్పిన పెను ప్రమాదం అని ప్రచారం చేసుకున్నారని దుయ్యబట్టారు. హైదరాబాద్ లో హైడ్రా చర్యలను పచ్చ మీడియా ప్రశంసిస్తోందని... గతంలోనే జగన్ అక్రమ కట్టడాలను కూల్చడం ప్రారంభించారని చెప్పారు.

## డీఎస్సీ అభ్యర్థుల వినతి: ఫైనల్ కీలో తప్పులున్నాయి.. సరిచేయండి సారూ..



హైదరాబాద్ పెన్ పవర్:పాఠశాల విద్యాశాఖ అధికారులు విడుదల చేసిన డిఎస్సి ఫైనల్ కీ లో తప్పులు ఉన్నాయని ... వాటిని సరిచేసి మరోసారి ఫైనల్ కీ విడుదల చేయాలని డిఎస్సి అభ్యర్థులు అధికారులను కోరారు. హైదరాబాద్ లక్డికపుల్ లోని పాఠశాల విద్య శాఖ కమిషనర్ ను కలిసి వినతిపత్రాన్ని అభ్యర్థులు అందజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిర్వహించిన మొదటి డీఎస్సీలో అధికారుల నిర్లక్ష్యం వల్ల తాము మార్కులు కోల్పోతున్నామన్నారు. ప్రైమరీ కీ ను ఆగస్టు 13 న రిలీజ్ చేశారని... అందులో తప్పులు ఉన్నాయని మొరపెట్టుకున్నామని , తిరిగి ఫైనల్ కీ లో కూడా అదే తరహా తప్పులు దొర్లాయన్నారు. అధికారులకు ఆ తప్పులకు సంబంధించిన అన్ని వివరాలను అందజేశామని తెలిపారు. ఫైనల్ కీ లో తప్పులను సరిదిద్ది , తాము కోల్పోయిన మార్కులను కలిపి , రిజల్ట్స్ విడుదల చేయాలని కోరారు.

## ప్రకాశం బ్యారేజీని పడవలు ఢీకొట్టిన కేసు... ఇద్దరిని అరెస్ట్ చేసిన పోలీసులు



హైదరాబాద్ పెన్ పవర్: ప్రకాశం బ్యారేజీని భారీ పడవలు ఢీకొట్టి ధ్వంసం చేసిన ఘటనలో విజయవాడ పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు ముమ్మర దర్యాప్తు చేపట్టారు. బ్యారేజీ వద్దకు కొట్టుకు వచ్చిన వాటిలో మూడు పడవలు కుక్కలగడ్డ ఉషాద్రికి చెందినవిగా గుర్తించారు. ఉషాద్రితో పాటు సూరాయపాలెంకు చెందిన రామ్మోహన్‌ను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. వారిని కోర్టుకు తరలించారు.భారీ వర్షాలు, వరదల కారణంగా సెప్టెంబర్ 1న ప్రకాశం బ్యారేజీ కౌంటర్ వెయిట్లను నాలుగు పడవలు బలంగా ఢీకొట్టాయి. దీంతో 67, 69, 70 గేట్ల వద్ద దాదాపు 17 టన్నుల కౌంటర్ వెయిట్లు ధ్వంసమయ్యాయి. ఈ పడవల కోసం తామే యజమానులం అంటూ ఎవరూ రాలేదు. ఈ క్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు జరిపిన పోలీసులు ఈ ఘటనలో యజమానుల నిర్లక్ష్యం ఉన్నట్లు గుర్తించారు. ఈ ఘటనలో ఏమైనా కుట్ర కోణం ఉందా? అనే కోణంలో దర్యాప్తు జరుపుతున్నారు.

# ఆటోలో మరచిపోయిన 'డైమండ్ లాకెట్'ను తీసుకెళ్లి ఇచ్చిన డ్రైవర్.. నిజాయతీకి సర్వత్రా ప్రశంసలు

**నిజాయతీకి నిలువుటద్దంగా నిలిచిన గురుగ్రామ్ ఆటో డ్రైవర్**

**ఆటోలో బ్యాగు మరచిపోయిన ప్రయాణికురాలికి తీసుకెళ్లి ఇచ్చిన డ్రైవర్**

**అందులో ఎంతో విలువైన వస్తువులు ఉన్నా ముట్టుకోని వైనం**

**ఆటో డ్రైవర్‌పై కురుస్తున్న ప్రశంసల జల్లు**



హైదరాబాద్ పెన్ పవర్:ఈ రోజుల్లో ఇంత నిజాయతీపరులు ఉన్నారా? అని ఆశ్చర్యపోయేలా ఓ ఆటో డ్రైవర్ వ్యవహరించాడు. గురుగ్రామ్‌కు చెందిన ఓ ఆటోడ్రైవర్ తన ఆటోలో ప్రయాణించిన ఓ మహిళా ప్రయాణికురాలు హ్యాండ్ బ్యాగును మరచిపోగా... దానిని చెక్కుచెదరకుండా తీసుకెళ్లి అందించాడు. ఆ బ్యాగులో ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, క్రెడిట్, డెబిట్ కార్డ్ వంటి కీలకమైన డాక్యుమెంట్లు మాత్రమే కాదు... తన అమ్మ, అమ్మమ్మ గుర్తుగా ఇచ్చిన డైమండ్ పొదిగిన బంగారు లాకెట్ కూడా ఉంది. అవన్నీ చూసిన తర్వాత కూడా డ్రైవర్ ఎంతో నిజాయతీగా తీసుకెళ్లి బ్యాగును తిరిగి ఇచ్చేశాడు. ఈ అనుభవం తన స్నేహితురాలికి ఎదురైందంటూ అర్నవ్ దేశ్‌ముఖ్ అనే వ్యక్తి లింక్డ్ఇన్ వేదికగా ఈ విషయాన్ని వెల్లడించారు. తన స్నేహితురాలు మధ్యాహ్నం 1 గంటల సమయంలో ఆటో ఎక్కిందని, డ్రైవర్‌కు యూపీఐ పేమెంట్ చేసిన ఆమె అనుకోకుండా తన పర్సును ఆటోలో మరచిపోయిందని చెప్పారు. "బ్యాగు పోయిందని గుర్తించిన తర్వాత ఆమెతో పాటు ఇంట్లో వాళ్లందరూ తీవ్ర ఆందోళనకు గురయ్యారు. రికవరీ కోసం ప్రయత్నించారు. యూపీఐ మెసెంజర్ ద్వారా డ్రైవర్‌ను సంప్రదించడానికి ప్రయత్నించారు. కానీ అతడు రెస్పాండ్ కాలేదు. దీంతో వారు గురుగ్రామ్ పోలీసులకు సమాచారం అందించారు. ఫిర్యాదు అందిన వెంటనే పోలీసులు రంగంలోకి దిగారు. సాయంత్రం 4 గంటల సమయంలో పోలీసులు ఆటోని ట్రాక్ చేయడం మొదలుపెట్టారు. ఈ ప్రయత్నాలు కొనసాగుతుండగానే ఒక గంట తర్వాత ప్రాపర్టీ మేనేజర్ నుంచి ఒక ఫోన్ వచ్చింది. మణిరుల్ జమాన్ అనే ఆటో డ్రైవర్ బ్యాగును తీసుకొచ్చి ఇచ్చాడని సమాచారం అందించారు. బ్యాగ్‌లోని డైమండ్ లాకెట్ తో పాటు ప్రతి ఒక్క వస్తువు చెక్కుచెదరకుండా ఉన్నాయని చెప్పడంతో నా స్నేహితురాలు, కుటుంబ సభ్యులు, మేమందరం ఎగిరి గంతేశాం. చాలా సంతోషంగా భావించాం" అని అర్నవ్ దేశ్‌ముఖ్ రాసుకొచ్చారు. "ఈ విషయంలో నాకు కళ్లలో నీళ్లు తిరిగాయి. మా అందరి మనసులకు గొప్ప ఉపశమనం దక్కింది. బ్యాగ్‌లో ఉన్నవన్నీ యథాతథంగా అప్పగించి డ్రైవర్ వెళ్లిపోయాడు. ఈ పరిణామంతో గురుగ్రామ్ వంటి ప్రధాని శ్రేణి నగరాల్లో కూడా దేవుడు ఉన్నాడని, మానవత్వం ఉందనే మా విశ్వాసం మరింత బలపడింది" అని అర్నవ్ వ్యాఖ్యానించారు.కాగా ఇంత నిజాయతీగా వ్యవహరించిన ఆటో డ్రైవర్ మణిరుల్ జమాన్‌పై నెటిజన్లు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. ఇలాంటి ఘటనలు సమాజాన్ని మేలుకొలుపుతాయని వ్యాఖ్యానిస్తున్నారు. "మంచి వ్యక్తులు ఉన్నారు. ప్రపంచాన్ని మంచి ప్రదేశంగా మార్చే నిశ్శబ్ద హీరోలు వారు" అని ఓ వ్యక్తి వ్యాఖ్యానించారు.

# భరించలేని తలనొప్పా.. ఓ 10 సెకన్లు ఇలా ట్రై చేయండి.

హైదరాబాద్ పెన్ పవర్:మారిన లైఫ్ స్టైల్, పెరిగిన ఒత్తిడి కారణంగా ఈరోజుల్లో తలనొప్పి చాలా కామన్ అయిపోయింది. కాఫీ, టీ, టాబ్లెట్స్, జండూ బామ్ వంటి వాటితో తాత్కాలిక ఉపశమనం పొందినప్పటికీ శాశ్వత పరిష్కారం అందక చాలా మంది ఇబ్బంది పడుతుంటారు. తలనొప్పికి చాలా కాలం పెయిన్ కిల్లర్స్ వాడితే సైడ్ ఎఫెక్ట్స్ కూడా వచ్చే ప్రమాదం ఉంది. అయితే, కొన్ని టిప్స్ ఫాలో అయితే తలనొప్పిని టాబ్లెట్స్ వాడకుండానే తగ్గించుకోవచ్చు.

తలనొప్పికి మన భావోద్వేగాలతో సంబంధం ఉంది. అందుకే.. తలనొప్పి మొదలవగానే ఆలోచించడం మానేసి శ్వాస మీద ధ్యాస పెట్టగలిగితే తక్షణమే ఉపశమనం పొందొచ్చు.

శరీరానికి సరిపడా నీళ్లు అందకపోయినా కూడా తలనొప్పి మొదలవుతుంది. ఒక గ్లాసు చల్లటి నీళ్లు తాగితే తలనొప్పి నుండి ఉపశమనం పొందొచ్చు.

కొన్ని ఐస్ ముక్కలను గుడ్డలో చుట్టి తలచుట్టూ ఆడిస్తే క్షణాల్లో తలనొప్పి తగ్గిపోతుంది. లేదంటే గోరువెచ్చటి నీటితో ముఖం కడుక్కున్నా కూడా తలనొప్పి తగ్గుతుంది.

ఫోర్ హెడ్, కణతల మీద మృదువుగా మర్దన చేసినా తలనొప్పి నుంచి ఉపశమనం పొందొచ్చు.

చిన్న అల్లం ముక్క నోట్లో వేసుకుంటే తలనొప్పి మటుమాయం అవుతుంది.

తీవ్రమైన తలనొప్పి చిటికెలో తగ్గాలంటే.. నిమ్మరసంలో అల్లం కలిపి తాగండి.



పుదీన ఆకులను పేస్టులా చేసి.. నుదురు, మెడ మీద అప్లై చేస్తే.. వెంటనే ఉపశమనం లభిస్తుంది.

లవంగాల పొడిని ఒక గుడ్డలో కట్టి వాసన పీలిస్తే.. తలనొప్పి చిటికెలో మాయమవుతుంది..

శరీరంలో కొవ్వు తగ్గించుకోవాలనుకునేవారు... కూరల్లో పచ్చిమిర్చి వాడితే.. అందులోని పోషకాలు శరీరంలో అదనపు కొవ్వును కరిగిస్తాయి.

ఎర్ర ఉల్లిగడ్డను నలిపి పీలిస్తే... తలనొప్పి తగ్గిపోతుంది.

తలనొప్పి ఎక్కువగా వస్తుంటే రోజుకు 8 నుంచి -10 గ్లాసుల నీరు తప్పనిసరిగా తాగాలి.

కొబ్బరినీళ్లు, మజ్జిగ వంటి పానీయాలను ఎక్కువగా తీసుకోవాలి.

బాగా తలనొప్పిగా ఉన్నప్పుడు జీడిపప్పు, బాదం వంటి డ్రై ఫ్రూట్స్ ను గుప్పెడు తింటే తలనొప్పి తగ్గుతుంది.

మెగ్నీషియం లోపంతో కూడా తలునొప్పి వేధిస్తుంది. అందుకని మెగ్నీషియం ఉన్న పోషక పదార్థాలు తీసుకోవాలి.

మంచినీటిలో ధనియాలు, చక్కెర కలిపి తాగితే తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.

గంధం చెక్కను అరగదీసి నుదిటి పై రాయడం ద్వారా కూడా తలనొప్పిని తగ్గించుకోవచ్చు.

నిత్యం క్రమం తప్పకుండా 8 గంటలకు తగ్గకుండానిద్రపోవాలి, దీంతో పాటు వేళకు భోజనం చేయడం అలవాటు చేసుకోవాలి..

గ్లాస్ గోరు వెచ్చని పాలలో చిటికెడు పసుపు కలుపుకుని తాగితే జుకిత తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.

అల్లం ఎన్నో రకాల ఆయుర్వేద గుణాలని కలిగి ఉంటుంది. తలనొప్పిగా ఉన్నప్పుడు అల్లం టీని తాగడం వల్ల ఇనిస్టెంట్ రిలీఫ్ లభిస్తుంది..

రావిచెట్టు కాయలను మెత్తగా నూరి ఆగుజ్జును నుదిటిపై రాసినా తలనొప్పి తగ్గిపోతుంది.


నువ్వుల నూనెను రోజూ తలకు మర్దన చేయటం వల్ల రక్త ప్రసరణ జరిగి నొప్పి తొలగిపోతుంది.

వెల్లుల్లిపాయలను నూరి కణతలకు పట్టులాగా వేయాలి. అలాగే ఖర్జూర గింజలు నీటితో నూరి రాయవచ్చు. దీని వల్ల తలనొప్పి పోతుంది.

కుంకుడు చెట్టు ఆకులను తలకు దట్టంగా కట్టినా తలనొప్పి తగ్గుతుంది.

తలనొప్పి ఎక్కువగా ఉన్నప్పుడు దాల్చిన చెక్కను నీటితో నూరి కణతలకు రాస్తే తగ్గిపోతుంది.

## హైదరాబాద్ లో గంటల వినాయకుడు..



**హైదరాబాద్ పెన్ పవర్:** దేశవ్యాప్తంగా వినాయక చవితి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయిసామాన్యుల నుంచి సెల్రబిటీల వరకు చాలా మంది తమతమ ఇళ్లలో సందడిగా వేడుకలు జరుపుకున్నారు. గతంలో ప్రపంచ కుబేరుల్లో ఒకరైన అంబానీ నివాసంలో గంటలతో తయారు చేసిన వినాయకుడిని ప్రతిష్ఠించారు. ఈ ఏడాది (2024) అలాంటి వినాయకుడిని కొంపల్లిలో కొలువుదీరాడు. హైదరాబాద్ వ్యాపారసంస్థ రాయ్ చాందినీ గ్రూప్ నిర్వహించే గణపతి ఉత్సవాల్లో గంటలతో తయారు చేసిన వినాయకుడిని ముంబై నుంచి హైదరాబాద్ కొంపల్లి లోని రాయ్ చాందినీ మాల్ కు తీసుకొచ్చి పూజలు చేస్తున్నారు. 12 వేల గంటలతో తయారైన వినాయకుడి భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. గంటల వినాయకుడిని చూసేందుకు భక్తులు బారులు తీరారు. వినాయకుడని దర్శించుకొనేందుకు వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా మాల్ యాజమాన్యం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.

## తెలంగాణలో ఏసీబీ దూకుడు.. రికార్డే ఇది.. 8 నెలల్లోనే ఇన్ని అవినీతి కేసులా..!




**హైదరాబాద్ పెన్ పవర్::** తెలంగాణలో అవినీతి నిరోధక శాఖ దూకుడు పెంచింది. 8 నెలల్లో 145 అవినీతి, లంచం కేసులు నమోదు చేసి 109 మంది అవినీతిపరులను అరెస్ట్ చేసింది. ఇందులో 30 మంది రెవిన్యూ శాఖకు చెందిన వ్యక్తులు కాగా, 21 మంది హోం శాఖ, 18 మంది మున్సిపల్ శాఖకు చెందిన లంచగొండి, అవినీతిపరులు కావడం గమనార్హం. జనవరి 2024 నుంచి ఆగస్ట్ 2024 మధ్యలో 100 అవినీతి కేసులు రిజిస్టర్ అయినట్లు ఏసీబీ మాజీ డైరెక్టర్ జనరల్ సీవీ ఆనంద్ తెలిపారు. గడచిన 8 నెలల్లో 109 మంది అవినీతిపరుల ఆట కట్టించినట్లు ఆయన వెల్లడించారు.

నాలుగేళ్లలో 100 అవినీతి కేసులు నమోదు కాగా.. ఈ 8 నెలల్లోనే 145 కేసులు ఏసీబీ నమోదు చేసినట్లు తెలిపారు. పౌరులకు అవినీతి నిరోధక శాఖపై నమ్మకం పెరిగిందని, అందువల్లే ధైర్యంగా ముందుకొచ్చి ఏసీబీని ఆశ్రయిస్తున్నారని హైదరాబాద్ కమిషనర్ గా సోమవారం నాడు బాధ్యతలు స్వీకరించిన సీవీ ఆనంద్ చెప్పారు. అవినీతిపరులపై ఫిర్యాదులు ఇటీవల పెద్ద ఎత్తున పెరగడంతో అవినీతి నిరోధక శాఖకు సిబ్బంది అవసరం ఏర్పడిందని ఆయన అభిప్రాయపడ్డారు.

# మంకీపాక్స్ ఎంట్రీ ఇచ్చేసింది.. భారత్‌లో తొలి మంకీపాక్స్ కేసు నమోదు

**హైదరాబాద్ పెన్ పవర్:** ఆఫ్రికా దేశాలను బెంబేలెత్తిస్తున్న మంకీపాక్స్ భారత్‌లో కూడా ప్రవేశించింది. విదేశాల వెళ్లి భారత్‌కు తిరిగొచ్చిన ఢిల్లీకి చెందిన ఒక వ్యక్తి మంకీపాక్స్ బారిన పడినట్లు కేంద్ర వైద్యఆరోగ్య శాఖ నిర్ధారించింది. ల్యాబ్ పరీక్షల్లో అతనికి మంకీపాక్స్ సోకినట్లు నిర్ధారణ అయిందని కేంద్రం పేర్కొంది. వెస్ట్ ఆఫ్రికన్ క్లేడ్ 2 రకం వైరస్ అతనికి సోకినట్లు కేంద్రం నిర్ధారించింది. ఈమేరకు ప్రెస్ నోట్ కూడా విడుదల చేసింది. దేశ ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కేంద్రం ప్రకటించింది.

భారత్ లో నమోదైన తొలి మంకీపాక్స్ కేసు ప్రపంచ ఆరోగ్య సంస్థ పబ్లిక్ హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించడానికి కారణమైన క్లేడ్ 1 మంకీపాక్స్ రకం కాదని కేంద్రం స్పష్టం చేసింది. ప్రస్తుతం మంకీపాక్స్ సోకిన ఆ యువకుడిని ఐసోలేషన్‌లో ఉంచి చికిత్స అందిస్తున్నామని, అందువల్ల వైరస్ వ్యాప్తికి అవకాశం లేదని కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ తెలిపింది. ప్రస్తుతం అతని ఆరోగ్యం నిలకడగా ఉందని పేర్కొంది. ప్రస్తుతానికి మంకీపాక్స్ వ్యాప్తి సంకేతాలు భారత్‌లో లేవని కేంద్రం వెల్లడించింది.మంకీపాక్స్ అనేది తేలికపాటి వైరస్. మశూచి లాంటిదే మంకీపాక్స్ కూడా. ఇది తొలిసారి 1958లో పరిశోధనల్లో భాగంగా కోతుల నుంచి ఈ వ్యాధిని కొనుగొన్నారు. అందుకే దీనికి మంకీపాక్స్ అని




పేరు పెట్టారు. 1970లో మొదటిసారి మనుషుల్లో ఈ వ్యాధి కనిపించింది. 2003లో అమెరికాలో ఈ వ్యాధి రోగులను గుర్తించారు. 2018లో ఈ వ్యాధి ఇజ్రాయెల్, బ్రిటన్ లకు చేరుకుంది. మంకీపాక్స్ వ్యాధి సోకితే జ్వరం, తలనొప్పి, వాపు, నడుంనొప్పి, కండరాల నొప్పి, అలసట వంటి లక్షణాలు కన్పిస్తాయి. ముఖం, చేతులు, కాళ్లపై దద్దుర్లు, బొబ్బలు ఏర్పడతాయి. ఒక్కోసారి శరీరమంతా ఇవి వచ్చే అవకాశం ఉంటుందని వైద్యులు తెలిపారు. ఈ లక్షణాలు 2-4 వారాలపాటు ఉంటాయి. ఈ వ్యాధి సోకిన వారిలో చాలామంది వారాల్లోనే కోలుకుంటారు. అయితే 10 మందిలో ఒకరికి ఇది ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉందని డబ్ల్యూహెచ్‌వో తెలిపింది.

మంకీపాక్స్ సోకిన జంతువు కరవడం, రక్తం, శరీర ద్రవాలు, జంతువుల యొక్క జుట్టును తాకడం ద్వారా ఈ వ్యాధి మనుషులకు సోకవచ్చు. ఇది ఎలుకలు, ఉడుతలు వంటి వాటి ద్వారాకూడా మనుషులకు వ్యాపిస్తుందని వైద్యులు తెలిపారు. దీనికితోడు వ్యాధి సోకిన జంతువు నుండి మాంసాన్ని సరిగ్గా ఉడికించకుండా తినడం ద్వారా కూడా ఈ వ్యాధి మనుషులకు సోకే అవకాశం ఉంది. దద్దుర్లు ఉన్నవారు ఉపయోగించే దుస్తులు,పరుపు, తువ్వాలను తాకడం ద్వారా మరొకరికి సోకుతుంది. మంకీపాక్స్ వ్యాధి సోకిన వారు చనిపోయే అవకాశాలు తక్కువే. చిన్న పిల్లలు, వృద్ధులకు ఇది ఎక్కువగా సోకే అవకాశం ఉంది.

# భర్త అంత్యక్రియలను అడ్డుకున్న భార్య.. రెండు రోజుల పాటు గోదావరి నది ఒడ్డునే మృతదేహం

**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్తి కోసం భర్త అంత్యక్రియలను భార్య అడ్డుకుంది. ఈ విషాద సంఘటన మంథనిలో చోటుచేసుకుంది. పెద్దపల్లి జిల్లా మంథని మండలం విలోచవరం గ్రామానికి చెందిన సునీల్, సంధ్య భార్యాభర్తలు. హైదరాబాద్ సిటీలో ఉంటున్నారు. వారికి ఒక కొడుకు కూడా ఉన్నాడు. ఏడాది నుంచి సునీల్, సంధ్యల మధ్య గొడవలు జరగడంతో ఇద్దరు వేరువేరుగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో మద్యానికి బానిసైన సునీల్, మూడు రోజుల క్రితం హైదరాబాద్ లో అనారోగ్యంతో చనిపోయాడు. సునీల్ కుటుంబ సభ్యులు అంత్యక్రియలు చేయడానికి డెడ్‌బాడీని



సొంతూరుకు తీసుకువచ్చారు.

అతని భార్య సంధ్య మంథనికి వచ్చి సునీల్ అంత్యక్రియలు కాకుండా అడ్డుకుంది. తనకు ఒక కొడుకు ఉన్నాడని, తనకు ఆస్తిలో వాటా ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఆస్తి వ్యవహారాల గొడవలతో దహన సంస్కారాలను అడ్డుకోవడంతో స్థానికులు, అధికారులు ఎంత నచ్చ చెప్పిన సంధ్య, ఆమె కుటుంబ సభ్యులు వినలేదు. సుమారు రెండు రోజుల పాటు గోదావరి నది ఒడ్డున సునీల్ డెడ్‌బాడీతో వారి కుటుంబ సభ్యులు అంత్యక్రియల కోసం వేచి చూశారు. చివరకు ఇవాళ తెల్లవారుజామున పెద్దమనుషులు నచ్చజెప్పడంతో సంధ్య తన కొడుకు తీసుకుని హైదరాబాద్‌కు వెళ్లిపోయింది.

# గసగసాలతో గంపెడు ప్రయోజనాలు.. వీటితో ఎన్నో సమస్యలు పరార్



**హైదరాబాద్ పెన్ పవర్:**సాధారణంగా అందరి వంటింట్లో మసాలా దినుసులు తప్పకుండా ఉంటాయి. ఇవి వంటలకు రుచి అందించడమే కాకుండా ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగిస్తాయి. మసాలా దినుసుల్లో ఒకటి గసగసాలు. ఇవి మంచి పోషక విలువలను కలిగి ఉంటాయి. రోజువారి ఆహారంలో భాగంగా గసగసాలను చేర్చుకోవడం అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. శరీరంలోని కణాల వాపు తగ్గడానికి, గుండె ఆరోగ్యం పనితీరు మెరుగుపరచడానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయి. ఇన్ని లాభాలు ఉన్న గసగసాల గురించిన మరిన్ని ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. భారతీయులు గసగసాల ప్రత్యేకత తెలుసు. వంట రుచిని ఇవి మార్చేస్తాయి. గసగసాలతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. వంటగదిలో గసగసాలు అందరికీ సుపరిచితమే. కానీ గసగసాలు వంట చేయడానికి మాత్రమే ఉపయోగపడతాయనుకుంటాం.. కానీ గుండె జబ్బులు, జీర్ణక్రియ, జుట్టు, చర్మ సమస్యలు, నిద్రలేమి, మధుమేహం, ఎముక అసాధారణతలు, నరాల సమస్యలు వంటి అనేక వ్యాధులకు చికిత్స చేసే ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగి ఉంటాయి

గసగసాలలో అనేక ఆరోగ్య ప్రయోజనాలు, పోషకాహారాలు ఉన్నాయి. 100 గ్రాముల మొత్తం గసగసాలలో కింది పోషకాలు ఉంటాయి.. పోషకాల మొత్తం శక్తి 536 కేలరీలు, ప్రొటీన్ 21.43 గ్రాములు, లిపిడ్ (కొవ్వు) 39.29 గ్రా, కార్బోహైడ్రేట్ 28.57 గ్రాములు, ఫైబర్ 25 గ్రాములు, చక్కెర 3.57 గ్రాములు, కాల్షియం 1,250 మిల్లీగ్రాములు, ఐరన్ 9.64 మి.గ్రా, మెగ్నీషియం 357 మి.గ్రా, జింక్ 8.04 మి.గ్రా ప్రధానంగా 3 రకాల గసగసాలు ఉన్నాయి. అవి తెల్ల గసగసాలు (వంట కోసం ఉపయోగించే ఆసియా లేదా భారతీయ గసగసాలు అని పిలుస్తారు), బ్లూ గసగసాలు (యూరోపియన్ గసగసాలుగా పిలుస్తారు, బ్రెడ్, ఇతర మిఠాయిలో ఉపయోగిస్తారు), ఓరియంటల్ గసగసాలు (ఓపియం గసగసాలు అని పిలుస్తారు.

**నిద్రలేమి నుండి ఉపశమనం :** గసగసాలలో మెగ్నీషియం పుష్కలంగా ఉంటుంది. ఇది ఒత్తిడి హార్మోన్ కార్టిసాల్ స్థాయిలను తగ్గిస్తుంది. ఒత్తిడి ఉపశమనం, ప్రశాంతమైన నిద్రకు దారితీస్తుంది. పడుకునే ముందు పాలలో గసగసాల టీ లేదా గసగసాల పేస్ట్ వేసి తాగడం వల్ల శరీరంలో మెటబాలిజం పెరిగి నిద్ర వస్తుంది. ఇది నిద్రలేమి వంటి సమస్యను నయం చేస్తుంది.

**మహిళల్లో వంధ్యత్వం :** స్త్రీలలో వంధ్యత్వాన్ని నివారించడంలో గసగసాలు, దాని నూనె చాలా మేలు చేస్తాయి. ట్రైడ్ ఫెలోపియన్ ట్యూబ్స్ ఫలదీకరణ గుడ్డు గర్భాశయ గోడకు అటాచ్ చేయకుండా నిరోధిస్తుంది. గసగసాలతో ఫెలోపియన్ ట్యూబ్‌లను ఫ్లష్ చేయడం ద్వారా, ఏదైనా శిధిలాలు లేదా శ్లేష్మ కణాలు కరిగి, అడ్డంకిని తొలగిస్తాయి. తద్వారా సంతానోత్పత్తి అవకాశాలు పెరుగుతాయి. గసగసాలలోని నార కామోద్దీపన లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది లిబిడోను పెంచుతుంది. లైంగిక జీవితాన్ని మెరుగుపరుస్తుంది.

**జీర్ణక్రియలో సహకరిస్తుంది :** ఫైబర్ పుష్కలంగా ఉండే గసగసాలు జీర్ణక్రియను ప్రోత్సహించడానికి చాలా ఉపయోగకరంగా ఉంటాయి. ఇది ఆహారం నుండి పోషకాలను గ్రహించడాన్ని పెంచుతుంది. ఇది మలబద్ధకాన్ని నయం చేస్తుంది. మలద్వారం ద్వారా వ్యర్థ పదార్థాలను సులభంగా వెళ్లేలా చేస్తుంది.

**గ్రహణ సామర్థ్యాన్ని పెంపొందించడం:** గసగసాలలో ఐరన్ పుష్కలంగా ఉన్నందున, అవి సహజంగా రక్తాన్ని శుద్ధి చేస్తాయి. రక్తంలో ఎర్ర రక్త కణాలు, హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుతాయి. మెదడుకు ఆక్సిజన్, ఎర్ర రక్త కణాల తగినంత సరఫరా న్యూరోట్రాన్స్మిటర్ల ఉత్పత్తిని నియంత్రించడానికి, అభిజ్ఞా శక్తిని పెంచడానికి సహాయపడుతుంది. దీని ద్వారా మతిమరుపు వంటి సమస్యలు తగ్గుతాయి.

**గుండెను ఆరోగ్యంగా ఉంచడం:** గసగసాలు చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. ఇందులోని ఒలీక్ యాసిడ్ రక్తపోటును తగ్గిస్తే, ఒమేగా-6 ఫ్యాటీ యాసిడ్ గుండెకు మరింత మేలు చేస్తుంది. ఇది గుండెపోటు ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం:** గసగసాలలో ఖనిజాలు, జింక్ పుష్కలంగా ఉన్నాయి. ఇవి ఎముక ఖనిజ సాంద్రతను పెంచుతాయి, ఎముకలు, బంధన కణజాలాలను బలోపేతం చేస్తాయి. ఎముక పగుళ్ల నుండి రక్షిస్తాయి. ఇందులోని మాంగనీస్ ఎముకలలో కొల్లాజెన్ ఉత్పత్తికి సహాయపడుతుంది. తద్వారా ఎముకలు దెబ్బతినకుండా కాపాడుతుంది.

**చర్మం, జుట్టు ఆరోగ్యం :** గసగసాలలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. చర్మం, జుట్టు మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. అలాగే చర్మం మంట, స్కాల్ప్ ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. గసగసాలలోని అధిక మొత్తంలో లినోలిక్ యాసిడ్ దురద, కాలిన గాయాలు, స్కాబ్‌ల చికిత్సలో చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. గసగసాల పేస్ట్‌ను ఫేస్ మాస్క్‌గా ముఖానికి అప్లై చేయడం వల్ల మొటిమలు తొలగిపోయి, శుభ్రమైన, మెరిసే చర్మాన్ని అందిస్తాయి. మీ అందాన్ని మెరుగుపరుస్తుంది.

**బరువు తగ్గేందుకు..**బరువు తగ్గాలనుకునే వారు కచ్చితంగా గసగసాలు తినాలి.గసగసాలలో ప్రొటీన్, ఫైబర్, ఎనర్జీ, కార్బోహైడ్రేట్స్, ఐరన్, కాల్షియం, జింక్, విటమిన్ బి-6, ఒమేగా-6 ఫ్యాటీ యాసిడ్స్, మెగ్నీషియం, ప్రొటీన్ వంటి పోషకాలు ఉన్నాయి. గుండె, జీర్ణవ్యవస్థ, జుట్టు, చర్మం, నిద్రలేమి, మధుమేహం, ఎముకలు, నరాల సమస్యలతో సహ అనేక వ్యాధులలో ఇది ప్రభావవంతంగా ఉంటుంది.

**ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది:** గసగసాలలో కాల్షియం ,కాపర్ ఎక్కువగా ఉంటాయి. మీ ఎముకలు బలహీనంగా ,నొప్పిగా ఉంటే గసగసాలు తినడం మంచిది. గసగసాలు ఎముకలను బలపరుస్తాయి. ఇందులోని మాంగనీస్ ప్రొటీన్ కొల్లాజెన్ ఏర్పడటానికి సహాయపడుతుంది. ఇది తీవ్రమైన ఎముక నష్టాన్ని నివారించవచ్చు.

**రోగనిరోధక శక్తిని పెంచుతుంది :** గసగసాలలో బయోయాక్టివ్ పదార్థాలు ,యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. అనేక రకాల ఇన్ఫెక్షన్ల నుండి శరీరాన్ని రక్షిస్తుంది. బలమైన యాంటీ బాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ లక్షణాలతో, జింక్ జ్వరం, చలి, గొంతు నొప్పి ,ఇతర శ్వాసకోశ ఇన్ఫెక్షన్‌లను నివారించడంలో అత్యంత ప్రభావవంతమైనది. జీర్ణక్రియను మెరుగుపరచడానికి కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. గసగసాలలో డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది, ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది.

# అమ్మా.. గంగమ్మ తల్లి శాంతించు: హుస్సేన్ సాగర్ లో మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ పూజలు

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలుగురాష్ట్రాలలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని... గంగమ్మ తల్లిని శాంతింపజేసేందుకు హైదరాబాద్ ట్యాంక్ బండ్ హుసైన్ సాగర్ లో మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ట్రైబల్ రిజర్వేషన్ పోరాట సమితి , అల్ ఇండియా కాన్ఫెడరేషన్ ఆఫ్ ఎస్సి , ఎస్టీ ఓబీసీ , మైనార్టీ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గంగమ్మకు పసుపు కుంకుమ , ముక్కు పుడకను సమర్పించి , హారతి ఇచ్చి శాంతించాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా రాములు నాయక్ , కాన్ఫెడరేషన్ అధ్యక్షుడు మహేశ్వర్ రాజ్ మాట్లాడుతూ... నిజాం హయాంలో కూడా ఇలా వర్షాలు పడినప్పుడు , గండిపేట్ చెరువులో గంగమ్మకు నిజాం నవాబ్ పూజలు చేసేవారని గుర్తు చేశారు. గంగా-జముని తహజీబ్ కు అది నిదర్శనం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలిచి , వరద బాధితులకు 10 వేలు ఆర్థిక సహాయాన్ని అందించడం అభినందనీయమని అన్నారు. ఆంధ్ర , తెలంగాణ రాష్ట్రాలలో ప్రజలను ఈ భారీ వర్షాల నుండి కాపాడాలని గంగమ్మకు మొక్కుకున్నారు.



# సందర్భం ..ఇవి కాలేయానికి వద్దేవద్దు



**హైదరాబాద్ పెన్ పవర్:**శరీరంలో అతి ముఖ్యమైన అవయవాల్లో ఒకటి కాలేయం (లివర్). ఇది జీర్ణవ్యవస్థతో మంచి అనుబంధం కలిగి ఉంటుంది. తిన్న ఆహారాన్ని జీర్ణం చేయడమే కాకుండా.. జీర్ణమైన ఆహారాన్ని శరీరానికి అందేలా సమన్వయం? చేస్తుంది లివర్. ఇదొక్కటే కాకుండా శరీరంలో జరిగే దాదాపు ఐదు వందలకు పైగా ఇతర ప్రక్రియలను కూడా ఒకేసారి లివర్? కో %-% ఆర్డినేట్ చేస్తుంది. ఇలా నిరంతరంగా పనిచేయడం వల్ల లివర్?కు అనేక రకాలైన ఇబ్బందులు వచ్చే అవకాశముంది. అందులో భాగంగా వచ్చేదే హెపటైటిస్ ప్రాబ్లమ్?. ఈ నేపథ్యంలో హెపటైటిస్ గురించి సీనియర్ డాక్టర్? రాఘవేంద్రరావు చెప్తున్న వివరాలివి...

**హెపటైటిస్ అంటే..** లివర్? వాపు. హెపాటిక్ అంటే.. లివర్?కు సంబంధించినదని. ఇది గ్రీకు పదం. అసలు లివర్? వాపు ఎందుకొస్తుంది అంటే.. అందుకు అనేక కారణాలు ఉండొచ్చు. వాటిలో మద్యం తాగడం, కలుషితమైన నీరు, ఆహారం తీసుకోవడం, వైద్యుల సలహా లేకుండా విపరీతంగా మందులు వాడడం, కొన్ని రకాల ఆహారపదార్థాలు, జన్యుపరమైన లోపాలు వంటి కారణాలతో లివర్ వాపు వచ్చే అవకాశం ఉంది. వాటికి వేర్వేరు ట్రీట్?మెంట్లు ఉంటాయి. అయితే, ప్రపంచవ్యాప్తంగా చూస్తే.. లివర్? వాపు రావడానికి ముఖ్యమైన కారణం మాత్రం వైరల్ ఇన్ఫెక్షన్. అందుకని దాన్ని వైరల్ హెపటైటిస్ అంటారు.

పబ్లిక్? హెల్త్ పరంగా చూసినా.. అతి ముఖ్యమైన కారణం వైరల్? ఇన్ఫెక్షన్ అని తెలుస్తోంది. ఈ ఇన్ఫెక్షన్?లో హెపటైటిస్ ఎ, బి, సి, ఇ అనే నాలుగు రకాలున్నాయి.

హెపటైటిస్? ఎ, ఇ బారిన పడేందుకు ముఖ్య కారణాలు... కలుషిత ఆహారం, నీరు తీసుకోవడం. మల విసర్జన తర్వాత చేతులు శుభ్రంగా కడుక్కోక పోవడం. ఆహారం వండేటప్పుడు, తినేటప్పుడు చేతులు శుభ్రంగా లేకపోవడం వల్ల హెపటైటిస్ ఎ, ఇ వచ్చే ప్రమాదం ఉంది. అయితే ఈ వైరస్?లు సోకినప్పుడు మందులు, మనలోని రోగ నిరోధక శక్తితో వ్యాధి తగ్గుతుంది.

హెపటైటిస్? బి, సి కారణాలు.. హ్యూమన్ బాడీ ఫ్లూయిడ్స్ ద్వారా వచ్చే ఇన్ఫెక్షన్. లాలాజలం, ఇన్ఫెక్ట్? అయిన వారి రక్త మార్పిడి, అన్ ప్రొటెక్టెడ్? సెక్సువల్ ప్రాక్టీస్? వల్ల ఒకరి నుంచి మరొకరికి హెపటైటిస్ వైరస్ సోకే ప్రమాదం ఉంది. ఈ వైరస్?లు దీర్ఘకాలంలో ప్రభావం చూపిస్తాయి. లివర్ సిర్రోసిస్, లివర్ క్యాన్సర్?కు దారితీస్తాయి.

**చికిత్స...**

హెపటైటిస్ బి వైరస్‌కి వ్యాక్సిన్ ఉంది. ఈ వ్యాక్సిన్?ను ఏ వయసు వారైనా వేయించుకోవచ్చు. పుట్టిన పిల్లల నుంచే వ్యాక్సిన్ వేయాలి. కానీ, అవగాహనా లోపం వల్ల చాలామందికి ఈ వ్యాక్సిన్? అందుబాటులో ఉండట్లేదు.

హెపటైటిస్ సి వైరస్‌కి ఈ మధ్యనే మెడిసిన్స్ అందుబాటులోకి వచ్చాయి. ఆ మందులతో హెపటైటిస్ సి పూర్తిగా నయమవుతుంది.

**లక్షణాలు సాధారణం**

హెపటైటిస్ వైరస్ అనేది దాని తీవ్రత బట్టి లక్షణాలు చూపిస్తుంది. సాధారణంగా అయితే కామెర్లు కనిపిస్తాయి. జ్వరం వస్తుంది. ఎ, ఇ వైరస్?లు నాలుగైదు రోజుల్లో తెలుస్తాయి. అవి మందులతో తగ్గిపోతాయి. బి, సి వైరస్?లు బయటపడటానికే టైం పడుతుంది. అయితే, హెపటైటిస్ బి, సి వైరస్? వల్ల తీవ్ర అనారోగ్యానికి గురై, లివర్ పాడైనా కూడా లివర్ ట్రాన్స్?ప్లాంటేషన్?తో ప్రాణాలు కాపాడొచ్చు.

**లివర్‌హెల్త్‌కి కొన్ని జాగ్రత్తలు**

బాత్?రూంకి వెళ్లొచ్చాక చేతులు శుభ్రంగా కడుక్కోవాలి.

ఆహారం వండేటప్పుడు, తినేటప్పుడు చేతులు శుభ్రంగా ఉండాలి.

కాచి చల్లార్చిన నీళ్లు లేదా ఫిల్టర్ వాటర్ తాగాలి.

ఇలాంటి జాగ్రత్తలు తీసుకోవడం వల్ల ఎ, ఇ వైరస్?ల బారిన పడకుండా ఉండొచ్చు. ఒకవేళ వైరస్?లు సోకినట్లయితే పసరు వైద్యాల జోలికి వెళ్లకూడదు. ఎందుకంటే లోపల ఉన్న సమస్య తెలియకుండా పైకి కనిపించేదానికి మందు ఇవ్వడం వల్ల విపరీతమైన అనర్థాలు జరుగుతాయి. ఉదాహరణకు కామెర్లు అనేది ఒక రోగం కాదు. రోగ లక్షణం మాత్రమే. కామెర్లు రావడానికి వైరల్? ఇన్ఫెక్షన్? మాత్రమే కారణం కాదు. వేరే కారణాలు కూడా ఉండొచ్చు. ఏ విషయం తెలియకుండా గుడ్డిగా మందులు వాడడం సరికాదు. అంతేకాదు.. వయసుపైబడినవాళ్లు, గర్భిణీలకు ఈ వైరస్? సోకితే ప్రభావం తీవ్రంగా ఉంటుంది.

**ఉద్దేశం ఇదే**

వరల్డ్?హెపటైటిస్ డే.. ప్రతి ఏటా జులై 28న జరుగుతుంది. ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా లివర్?కు సంబంధించిన హెపటైటిస్ వ్యాధి, ట్రీట్?మెంట్స్? గురించి వివరంగా ప్రజలకు చెప్తారు. ప్రతి ఏటా ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్?వో) ప్రపంచంలోని అభివృద్ధి చెందుతున్న అన్ని దేశాలను పరిగణనలోకి తీసుకుని అవేర్?నెస్? ప్రోగ్రామ్?లు నిర్వహిస్తుంటుంది. ఈ ప్రోగ్రామ్?కు ఒక థీమ్ కూడా పెడతారు.

**ఈ ఏడాది థీమ్?...** 'ఇట్స్ టైం ఫర్ యాక్షన్'. అంటే సమస్య గురించి చర్య తీసుకునే టైం ఇది అని అర్థం. ఎందుకంటే ప్రతి 30 సెకన్లకు హెపటైటిస్ సంబంధిత వ్యాధితో ఒక మరణం సంభవిస్తోంది. అందుకే నివారించే చర్యలను వేగవంతం చేయాలి. డయాగ్నసిస్, ట్రీట్?మెంట్ ద్వారా ప్రాణాపాయం తప్పించొచ్చు. ఇక మనదేశంలో చూస్తే... వైరల్? హెపటైటిస్? అనేది ఎక్కువ ఇక్కడ. అందుకు కారణం కలుషితమైన నీరు, ఆహారం. వీటి వల్లే హెపటైటిస్? వ్యాధుల బారిన పడుతున్నారు. కాబట్టి ఆ రెండింటి విషయంలో కేర్?ఫుల్?గా ఉంటే కాలేయాన్ని కాపాడుకోవచ్చు.

# కేంద్రం ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లుకు మేం వ్యతిరేకం : తెలంగాణ వక్ఫ్‌బోర్డ్

**హైదరాబాద్ పెన్ పవర్:**కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లును తెలంగాణ వక్ఫ్ బోర్డ్ వ్యతిరేకిస్తోందని బోర్డ్ ఛైర్మెన్ సయ్యద్ అజ్మతుల్లాహ్ హుస్సేనీ అన్నారు. హైదరాబాద్ నాంపల్లి హజ్ హౌస్ లో వక్ఫ్ బోర్డ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర తీసుకొచ్చిన ఈ బిల్లును మొట్టమొదటిగా తెలంగాణ వక్ఫ్ బోర్డ్ వ్యతిరేకించిందని ఆయన తెలిపారు.

వ్యతిరేకించడంతో పాటు తమ వివరణను ఈ నెల 6న పార్లమెంట్ లోని 34 మంది ఎంపీలతో కూడిన జాయింట్ వర్కింగ్ కమిటీ ముందు ఇచ్చామన్నారు. కమిటీ తమ సూచనలను , అభ్యర్థనలను అడిగి తెలుసుకున్నారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏదైనా చట్టాన్ని సవరణ చేస్తే బలోపేతం కోసం ఉండాలని... కానీ నిర్వీర్యం చేసేలా ఉండకూడదన్నారు. ఈ బిల్లుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా మద్దతును కూడగట్టి , బిల్లును పాస్ కాకుండా చూస్తుందని ఆయన స్పష్టం చేశారు.

